Edit with WPS Office

# THE LETTER OF NEW CENTRAL COMMITTEE – A REVIEW

(23rd July 1950)

# నూతన కేంద్రకమిటీ లేఖ –ఒక సమీక్ష

(23 జులై 1950)

జ్యోతి బసు. (కలం పెరు బకుల్)

బి.టి.రణదివే, భవానీ సేన్ మరియు జి. అధికారి లలో గుర్తించబడిన ట్రాట్స్కీ వాద – టిటో వాద పంథా1950లో ముగిసి రాజేశ్వరరావు, బసవ పున్నయ్యల నేతృత్వంలో ఆంధ్రా మార్గం ముందుకు వచ్చిన సందర్భంలో జ్యోతిబసు యొక్క ఈ ప్రకటన వ్రాయబడింది. బి.టి.రణదివే పంథా లోని లోపాలనే కాక కొత్తది మరియు స్వల్ప కాలమే బ్రతికిబట్టకట్టిన ఆంధ్రా కార్యక్రమం, ఎత్తుగడల పంథాలోని అనేక లోపాలను జ్యోతిబసు యిందులో సమీక్షించారు. ఈ రెండు పంథాలపై విమర్శ సమకాలీన ప్రపంచంలో దాని విలువను నిలుపుకున్నది, నేటి భారతదేశంలోని ప్రజాతంత్ర ఉద్యమంలో సోషలిస్టు విప్లవానికి కట్టుబడి ఉండటం తక్షణ అవసరమనే భావన అంతర్లీనంగా ప్రబలంగా ఉన్నందున ఆంధ్రా పంథాలోని పరిమితులు సమస్య 1969లో సి.పి.ఐ.ఎం .ఎల్ ఆవిర్భావంతో నేడు మరలా ముందుకు వచ్చింది, గత అర్ధశతాబ్దిగా భారత విప్లవకారులలో సాధారణ సమస్యగా ప్రబలంగా ఉన్నది. మాస్కోలో భారత కమ్యూనిస్టు ప్రతినిధి వర్గానికీ కమ్యూనిస్టు పార్టీ సోవియట్ యూనియన్ (బోల్షివిక్), స్టాలిన్ ల మధ్య జరిగిన చర్చల సందర్భంలో ఈ రెండు పంథాలనూ సోవియట్ యూనియన్ (బోల్షివిక్), స్టాలిన్ లు తిరస్కరించడం జరిగింది. యుద్ధానంతర కాలంలో అమెరికా సంయుక్త రాష్ట్రాలతో సహా ఏ దేశానికైనా తక్షణ దశగా సోషలిజాన్ని సూచించటానికి కమ్యూనిస్టు పార్టీ సోవియట్ యూనియన్ (బోల్షివిక్)నిరాకరించింది, జనతా ప్రజాస్వామ్య స్థాపనను సార్వత్రిక తక్షణ అవసరంగా సిఫార్సు చేసింది. ఆంధ్రా మార్గంపై స్పందిస్తూ భారతదేశంలో సాయుధ పోరాట ఆవశ్యకతను జ్యోతిబసు ఆమోదించాడు. అదేసమయంలో ఆంధ్రా కమ్యునిస్టుల విప్లవ పోరాటాల కార్యాచరణ ప్రణాళికలో కార్మికవర్గ, కార్మికవర్గ ఐక్యత పాత్రను గురించి ఏమీ లేకపోవడాన్ని, కార్మికోద్యమంలో పనిచేస్తున్న సి.పి.ఐ ఇతర నాయకుల మాదిరిగానే రైల్వే కార్మికుల యూనియన్ లో జాతీయ నాయకుడైన జ్యోతిబసు ఎత్తి చూపాడు. తెలంగాణా పోరాట పాత్రను ఘనంగా పొగుడుతూనే విప్లవ కార్యాచరణ క్రమంలో గెరిల్లా యుద్ధ స్థితి భారత దేశంలోని పెద్ద ప్రాంతంలో లేదని ఆయన నొక్కి చెప్పాడు. ఇంకా మావు మరియు చైనా కమ్యూనిస్టు పార్టీల రచనలకు భిన్నంగా ఆ సమయంలో విజయవంతం అవడంలో జాతీయ బూర్జువా వర్గం మరియు పెటీ బూర్జువా వర్గం యొక్క ప్రాముఖ్యత లాగానే సోవియట్ యూనియన్ యొక్క, ప్రజాస్వామ్య శిబిరం యొక్క మరియు ప్రపంచ

Edit with WPS Office

కార్మికవర్గం యొక్క కేంద్ర స్థానాన్ని ఆంధ్రా కమ్యూనిస్టు నాయకులు గుర్తించలేదనే విషయాన్ని నొక్కి చెప్పాడు. బి.టి. రణదివే పంథా ను విమర్శిస్తూ 1950 జనవరి 27న కమ్యూనిస్టు సమాచార బ్యూరో తన సంపాదకీయాన్ని ప్రచురించిన కొన్ని నెలల తరువాత మాత్రమే ఆంధ్రా కమిటీ తన సిద్ధాంతంతో ముందుకు వచ్చిందనే విషయాన్ని కూడా దృష్టికి తీసుకువచ్చాడు. 1951 లో ఆమోదించిన భారత కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమం ఆంధ్రా మార్గం యొక్క పరిమితులను మించి చాలా దూరం వెళ్ళింది మరియు సాయుధ విప్లవానికి, కార్మికవర్గ తిరుగుబాటును రైతాంగ పాక్షిక విముక్తి పోరాటంతో జమిలిగా చెయ్యాలి.1951లో ఆమోదించిన విప్లవాత్మక కార్యక్రమాన్నీ, ఎత్తుగడల పంథానూ విభిన్న కోణాలలో కూలగొట్టడానికి, జ్యోతిబసు స్వయంగా చేసిన ప్రయత్నాలతో సహా కమ్యూనిస్టు ఉద్యమంలోని మూడు ప్రధాన స్రవంతుల నిరంతర ప్రయత్నాలకు 1953 నుండి 69 వరకు సుదీర్ఘ కాలంపాటు పట్టింది.

విజయ్ సింగ్

Edit with WPS Office

# బెంగాల్ పార్టీలో అంతరంగిక పోరాటం

# 23-7-1950

# నూతన కేంద్రకమిటీ లేఖ – ఒక సమీక్ష

## జ్యోతి బసు (కలం పెరు బకుల్)

1. నూతన కేంద్రకమిటీ యొక్క ముఖ్యోద్దేశ్యం భారత దేశంలో ఉన్న పరిస్థితులపై మన నూతన పంథా మరియూ అవగాహన లోని కొన్ని ముఖ్యాంశాలను సంక్షిప్తంగా వివరించడం. అదే సమయంలో నాయకత్వం అనుసరించిన విధానాలలో టిటోవాద నేరాల సంక్షిప్త విశ్లేషణనూ, నిర్మాణపరమైన కొత్త నిర్ణయాలనూ సూచిస్తుంది. నా సమీక్ష లేఖలోని ప్రధాన అంశాలను సంగ్రహంగా పరిశీలిస్తుంది.

2. భారత దేశంపై సమాచార బ్యూరో సంపాదకీయం ప్రచురించబడినప్పటి నుండీ, ఈ క్లిష్ట సమయంలో మన పార్టీని సరైన పొత్తుల వైపు తీసుకురావడానికి, సాధారణంగా బెంగాలులోని పార్టీ సభ్యులు ప్రాధమిక మార్క్సిష్టు, సోవియట్, చైనా మరియూ అంతర్జాతీయ సాహితాన్ని గతంలో ఎన్నడూ లేనంతగా అధ్యయనం చేస్తున్నారు. పొలిట్ బ్యూరో, కేంద్ర కమిటీలు చేసిన ఘోరమైన తప్పిదాలను, నేరాలను మనమందరం గుర్తించడం ప్రారంభించాము. ఈ పరిస్థితులలో మన రాజకీయ, సంస్థాగత వ్యవహారాలలో అంతిమ ప్రయత్నం కనీసం కేంద్ర కమిటీలలోని ఒకభాగం సాహసోపేతమైన ముందడుగు వేస్తుందని ఆశిస్తున్నాము. కానీ గత ఐదు నెలలుగా కేంద్రకమిటీ మౌనం వహించి, పొలిట్ బ్యూరో, రాష్ట్ర కమిటీలు పార్టీ అంతరంగిక పరిస్థితులను మరింత దిగజార్చడానికి అనుమతించింది. ఎంతోకాలంగా వేచిచూస్తున్న కేంద్రకమిటీ లేఖ యిప్పుడు వచ్చినప్పుడు, మా అంచనాలను అందుకోవడంలో అది సాధారణంగా విఫలమయ్యింది. ప్రధానంగా బలహీనమైనవిగానూ, తప్పు సూత్రీకరణలుగానూ నాకు కనిపిస్తున్న వాటిని సరిదిద్దే నా ప్రయత్నమే యిది. నేను అంగీకరించిన అంశాలను ప్రస్తావపూర్వకంగానే నేను ప్రస్తావించాను.

3. రాజకీయఅంశాలు: వర్తమాన పరిస్థితులపై ప్రధాన సూత్రీకరణలు(లేఖ ఆంగ్ల ప్రతిలోని పేజీ 4 లో).ఇక్కడ చేసిన సూత్రీకరణలో, భారత, చైనా వంటి వలస దేశాల జాతీయ విముక్తి పోరాటాలలో సోవియట్ యూనియన్ పాత్రకు ఎటువంటి నిర్ణయాత్మక పాత్రా ఉన్నట్లు కనపడదు. మన ఈ సూత్రీకరణలో కానీ లేదా తరువాత ప్రచురించిన పొలిట్ బ్యూరో పత్రాలలో కానీ ఈ లోపాన్ని సరిగా ఎత్తిచూపలేదు, అది ఇప్పుడు తప్పక చేయాలని నేను అనుకుంటున్నాను. రెండవ ప్రపంచ యుద్ధానంతరం తలెత్తిన ఇతర సానుకూలాంశాలతో(sic) సోవియట్ యూనియన్ పాత్రను సమానంగా చూడలేము. కామ్రేడ్ లీ లీ సాంగ్ (sic) చైనా ప్రజల విజయానికి తోడ్పడిన ఇతర అంతర్జాతీయ సానుకూల పరిస్థితులను ఎత్తిచూపుతూ ఈ క్రింది సూత్రీకరణ చేశారు:

"కానీ ఆ పరిస్థితులతో మాత్రమే విజయం సాధించలేము, అందుకు అనుకూలమైన అంతర్జాతీయ పరిస్థితులు కూడా వుండాలి. అవేమిటంటే సోవియట్ యూనియన్ ఉనికి, సోవియట్ యూనియన్ మరియు ప్రపంచ కార్మికవర్గం ఇచ్చిన మద్దతూ, సానుభూతీ. రష్యా అక్టోబరు విప్లవ విజయం చైనా కార్మికవర్గానికి తమ విముక్తి మార్గాన్ని చూపి, వారికి గొప్ప ప్రేరణను మరియూ ప్రోత్సాహాన్నీ యిచ్చింది. సోవియట్ యూనియన్ నాయకత్వంలో ఫాసిష్టు వ్యతిరేక రెండో ప్రపంచయుద్ధంలో సాధించిన విజయం జర్మనీ-ఇటలీ-జపాన్ ల ఫాసిష్టు

Edit with WPS Office

కూటమి ఓటమికీ, తూర్పు యూరపులో వివిధ నూతన ప్రజాస్వామిక దేశాల ఆవిర్భావానికీ దారితీసి, పాశ్చాత్య దేశాలలోని వీరోచిత కార్మికవర్గ పోరాటాలకూ, అణచివేతకు గురౌతున్న ప్రాచ్య (తూర్పు) దేశాలకూ ప్రేరణ యిచ్చింది. సామ్రాజ్యవాదుల ప్రధాన దృష్టిని యూరపు వైపునకు మళ్ళించి, తద్వారా సామ్రాజ్యవాదాన్నీ, దానివెనుక పెంపుడు కుక్కలా పరుగెట్టే చియాంగ్ కై షేక్ నూ నడ్డివిరచి సంపూర్ణ విజయాన్ని సాధించడానికి చైనాకు తోడ్పడింది. చైర్మన్ మావో సే టుంగ్ చెప్పినట్లు: సోవియట్ యూనియన్ అనేది లేకపోతే, ఫాసిష్టు వ్యతిరేక రెండో ప్రపంచయుద్ధ విజయం లేకపోతే, సామ్రాజ్యవాద జపనీయులు వోటమి పొందకపోతే, అనేక నూతన ప్రజాస్వామిక దేశాల ఆవిర్భావం జరిగి ఉండకపోతే, తూర్పున అణచివేతకు గురౌతున్న వలసదేశాలలో పోరాటాలు ఉవ్వెత్తున చెలరేగకపోతే,అమెరికా సంయుక్త రాష్ట్రాలలో, బ్రిటన్, ఫ్రాన్సు, ఇటలీ, జపాన్ తదితర పెట్టుబడిదారీ దేశాలలోని ప్రజలు అణచివేతకు వ్యతిరేకంగా ఉవ్వెత్తున పోరాటాలు చేసి ఉండకపోతే, మనకు విజయం సాధ్యం అయ్యేదా? ఖచ్చితంగా సాధ్యమయ్యేది కాదు. అందుచేత మనం మొత్తం ప్రపంచ కార్మిక వర్గానికీ, స్టాలిన్ కూ గౌరవించి, కృతజ్ఞతలు తెలియజేయవలసిన విధంగా రుణపడి ఉన్నాము!" (China Digest Vol. VII, No.6.p.20).

భారత దేశం వలసరాజ్య దేశమనీ, సామ్రాజ్యవాదుల యొక్క జూనియర్ బూర్జువా భాగస్వాములనీ,వచ్చిన మార్పల్లా ప్రత్యక్ష పాలననుండి పరోక్ష పాలనకు మారడమే ననీ సరిగ్గానే నొక్కి వక్కాణించారు. ట్రాట్స్కీ వాదులు చైనాలో చేసిన మాదిరిగానే ఇక్కడ పాత పొలిట్ బ్యూరో, ఈ వలస లక్షణాన్నీ, సామ్రాజ్యవాద ఆధిపత్యాన్నీ గుర్తించ నిరాకరించింది.

చైనా మార్గం యొక్క రెండు ముఖ్య లక్షణాలు (అ)– విస్తృత రైతాంగ మేధావుల,సామ్రాజ్యవాదుల నుండి బాధలు మరియూ ఆంక్షలతో బాధపడుతున్న పెట్టీ బూర్జువాలతో కూడిన సామ్రాజ్యవాద వ్యతిరేక అన్ని వర్గాల ఐక్యసంఘటన మరియు (ఆ) గ్రామీణ ప్రాంతాలలో సాయుధ పోరాటం తదితరాలను సమాచార బ్యూరో సంపాదకీయానికి అనుగుణంగానే, సరిగ్గానే చెపారు.

కానీ మధ్యతరగతి బూర్జువా వర్గంపై చేసిన సూత్రీకరణే గందరగోళం గానూ తప్పుగానూ ఉందని నేను భావిస్తున్నాను. ఈ మధ్య తరగతి బూర్జువా వర్గంతో ఐక్యసంఘటనను హద్దులలో పెట్టడమూ, తిరస్కరించడమూ కేంద్ర కమిటీ ప్రధాన ధ్యేయమనేది స్పష్టమే. జాతీయ విముక్తి పోరాటంలో వారిని మిత్రులుగా చూడాలని మర్యాదపూర్వకంగా మాత్రమే చెప్పబడింది. ఇది(sic) అతివాద ముఠాతత్వ ధోరణి కొనసాగింపే. భూస్వామ్య వర్గం తోనూ, బడా పెట్టుబడిదారుల ప్రయోజనాలతోనూ వారికున్న సన్నిహిత సంబంధమొక్కటి మాత్రమే వారిని ప్రజాతంత్ర విప్లవానికి వారిని శతృవులను చేయదు. సామ్రాజ్యవాద వ్యతిరేక శిబిరంలో మధ్యతరగతి బూర్జువా వర్గం నికరమైన లేదా నమ్మదగిన వారు కాదనీ, ఈ మధ్యతరగతి బూర్జువా వర్గంలో మితవాద ప్రగతి నిరోధక శక్తులున్నాయనీ, ఈ మితవాద ప్రగతి నిరోధక శక్తుల ప్రగతి నిరోధక ధోరణులపై దెబ్బ కొట్టవలసి యుందని (sic) హెచ్చరించవలసి యుంది. కానీ వారితో ఐక్యమవడం, పోరాడడం ఎలా ప్రాధమిక కర్తవ్యమో కూడా వివరించడం కూడా అవసరం. అది ఎంత తాత్కాలికమైనది అయినా, సాధ్యమైనంతవరకే మొత్తం మధ్యతరగతి బూర్జువా వర్గంతో ఐక్యత అనేది సాధించడమే ప్రధానమైన విషయం. మధ్యతరగతి బూర్జువా వర్గంతో ఐక్యత విషయంలో స్టాలిన్ మరియూ లీ లీ సాన్ ల రచనల నుండి కొన్ని సంబంధిత భాగాలను ఉదహరించడం కన్నా మెరుగ్గా నేనేమీ చెప్పలేను. చైనా సమస్యపై ట్రాట్స్కీ వాద మార్గాన్ని తిరస్కరిస్తూ స్టాలిన్ ఈ విధంగా చెప్పాడు: అవి తాత్కాలికమైనవి, అస్థిరమైనవి, సందేహాస్పదమైనవీ లేదా నమ్మదగనివి ఐనప్పటికీ కార్మికవర్గం కోసం సామూహిక మిత్రులను కోరుకునే ఏ చిన్న అవకాశాన్నయినా ఉపయోగించుకోవడం, ప్రతి దేశంలోని ఒక కమ్యూనిష్టు పార్టీ అవసరం యొక్క మూలసూత్రం. ఇంకా సున్నితమైన బాగా ఆలోచించిన కార్మికవర్గ విధానాన్నికలిగి ఉండడం, తనకోసం మిత్రులను కనుగొనడంలో శత్రు శిబిరంలోని ప్రతి చీలికనూ ఉపయోగించుకొనే నైపుణ్యాన్ని కలిగి ఉండడం అవసరం. (Stalin; Comment on Current affairs on China; quoted by Chen Po – ta; China Digest, Jan' 50.)

ఈ విధానం ఆధారంగా కామ్రేడ్ లీ – లీ – సాన్ కార్మిక వర్గం విప్లవాన్ని విజయం వైపు ఎందుకు తీసుకు వెళ్ళగలదో ఈ క్రింది విధంగా వివరించాడు:

Edit with WPS Office

జాతీయ బూర్జువా వర్గంతో ఎలా వ్యవహరించాలనే విషయంలో సామ్రాజ్యవాదులను వ్యతిరేకించే బూర్జువావర్గాన్ని సామ్రాజ్యవాదులకు లొంగిపోయిన దళారీ బూర్జువావర్గం నుండి వేరు చేయడం ద్వారా, జాతీయ బూర్జువావర్గాన్ని దేశద్రోహులు చూసి వ్యతిరేకించకుండా, వారిని జాతీయ విముక్తి పోరాటంలో మిత్రులుగా చూడటం ద్వారా, జాతీయ బూర్జువావర్గం విషయంలో ఐక్యతా, పోరాటం ప్రధానఅంశం గా, సరైన సూత్రాన్ని అనుసరించడం ద్వారా సరైన విధానాన్ని కనుగొన్నందున ఆఖరికి చైనా కార్మికవర్గం శక్తివంతమైన జాతీయ ఐక్యసంఘటనను స్థాపించి నాయకత్వం వహించ గలిగింది. ఇది ఎందుచేత సాధ్యమయ్యిందంటే చైనా లాంటి దేశంలో జాతీయ బూర్జువావర్గానికి, సామ్రాజ్యవాదులతో, భూస్వామ్యవర్గంతో, నిరంకుశాధికార పెట్టుబడిదారులతో అనేక రకాల సంబంధాలు ఉన్నప్పటికీ, వారి దోపిడీకి, అణచివేతకు,వంటరిపాటుకు గురి అవడం కారణంగా వారు గూడా బాధింపబడ్డారు. అందుచేత జాతీయ బూర్జువా వర్గం ఊగిసలాటకూ, రాజీపడే ధోరణికీ లోనయ్యే అవకాశం ఉన్నా కూడా జాతీయ విముక్తి పోరాటంలో, సామ్రాజ్యవాదులతో, భూస్వామ్యవర్గంతో, నిరంకుశాధికార పెట్టుబడిదారులతో పోరాడేటప్పుడు వారిని పోరాటం నడుపుతున్న విప్లవప్రజాపక్షంవైపు గెలుచుకొని, వారితో ఐక్యత సాధించటానికి వీలుపడింది. ఈ సందర్భంలో, ఒకవైపు కార్మికవర్గం వారి మనస్సులను గెలిచి తమవైపు తిప్పుకునే, వారిని ఏకం చేసే వ్యూహాలను కలిగి యుండాలి, మరొకవైపు వారిలోని కొంత భాగంలో ఉన్న ఊగిసలాట ధోరణినీ, రాజీపడే, వారు వేసే ద్రోహపుటెత్తులను బహిర్గతం చెయ్యడంలోనూ, వ్యతిరేకించడంలోనూ ఎల్లవేళలా నైపుణ్యం కలిగి వుండాలి. (Li –Li –san (sic); China Digest Vol. III, No.6'49; pp. 18 -19).

జాతీయ బూర్జువా వర్గం యొక్క ద్వంద్వస్వభావం కారణంగా పీపుల్స్ చైనాలో జాతీయ బూర్జువావర్గంపై ఒక వ్యాసం వ్రాస్తూ యుహుయి వారిని గురించి ఈ క్రింది అవగాహనకు వచ్చాడు. "ఈ కారణంగానే జాతీయ బూర్జువావర్గంతో ఐక్యం అయ్యేటప్పుడు, వారికి వ్యతిరేకంగా తప్పనిసరిగా తగినరీతిలో పోరాటం కూడా చెయ్యాలి."

కేంద్రకమిటీ సూత్రీకరణ మరియూ పై సూత్రీకరణల మధ్య వ్యత్యాసం స్పష్టమే.

ఇదిలా ఉండగా (sic) ఫ్యూడల్ (భూస్వామ్య) సంబంధాలు ఆధిపత్యం వహిస్తున్నాయనీ, భారత దేశపు ఎజండాలోని సాయుధ పోరాట ప్రస్తుత దశలో వ్యవసాయవిప్లవం దానికి ఇరుసని సరిగానే నొక్కివక్కాణించినా,సాయుధపోరాటాన్నీ, వర్తమాన పరిస్థితులను వివరించినతీరు తప్పుత్రోవ పట్టించేదిగా ఉన్నదని నాకనుపిస్తున్నది. పూర్తి పత్రాలలో ఈ విషయాలపై ఏమి వివరణ ఉన్నదో నాకు తెలియదు. కాని నా ఈ విమర్శను ఈ లేఖలో వ్రాసిన దాని ఆధారంగా చేస్తున్నాను.

ప్రస్తుత సమయంలో సాయుధపోరాటం భారత దేశంలో జాతీయ విముక్తిపోరాట ప్రధాన రూపమని చెప్పటం సరైనదే, తెలంగాణా, ఆంధ్రా, మైమన్ ఇంగ లోని హాజోంగ్ ప్రాంతం మార్గాన్ని చూపుతున్నాయి. సాయుధ పోరాటం ప్రధాన రూపంగా లేని మరే మార్గంలోనైనా నెహ్రూ ప్రభుత్వ దాడిని తిప్పికొట్టడం, జాతీయ విముక్తి సాధ్యమని భ్రమలకు లోనవడం ప్రమాదకరం. ఈ క్రింది కారణాల చేత భారత దేశంలోని అనేక ప్రాంతాలలో గెరిల్లా పోరాటం ఒక అవసరమే కాదు, సాధ్యం కూడా. 1) భయంకరమైన ప్రజలందరి దుర్భర ఆర్ధిక పరిస్థితి. ప్రజాస్వామిక హక్కులన్నిటినీ ప్రభుత్వం కాలరాయడం, వారి పరిస్థితులు నానాటికీ క్షీణిస్తూ ఉండటం కార్మికులు చూశారు. రాజకీయంగా చైతన్యయుతమైన కార్మికవర్గం కాంగ్రెస్ ప్రభుత్వమే దీనికి బాధ్యురాలని గుర్తించింది. సాగు భూమి లేక రైతాంగం భూస్వామ్య దోపిడీకీ, దేశంలో అనేక ప్రాంతాలలో కరువు తాండవిస్తూ ఉన్నందున అణచివేతకు గురౌతున్నారు, పట్టణాలలోని పెట్టీ బూర్జువాలు బీదరికం లోకి నెట్టబడి, వారి ప్రజాస్వామిక స్వేచ్ఛ లన్నిటినీ కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కోవటాన్ని చూశారు. మధ్యతరగతి బూర్జువా వర్గానిది గూడా గత మూడు సంవత్సరాలుగా ఇదే పరిస్థితి, బడా బూర్జువా వర్గమూ, సామ్రాజ్యవాదులూ వారిపై విధిస్తున్న పరిమితులు పర్వతంలా పెరిగిపోవటం వలన వారి వ్యాపారాలు క్షీణిస్తున్నాయి. అన్ని పునర్నిర్మాణ పథకాలూ, ప్రణాళిక అని పిలవబడుతున్నదంతా బూటకమని తేలిపోయింది.

Edit with WPS Office

వీటితో పాటు జాతులసమస్యనూ, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు సమస్యనూ పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రభుత్వ తిరస్కరణ, అత్యంత తీవ్రమైన కేంద్రీకృత పరిపాలనా తదితరాలన్నీ అధికసంఖ్యాక ప్రజానీకాన్ని కలవరపెడుతున్నాయి.

సాధారణంగా ప్రజలు కొంత మార్పు కోసం ఎదురుచూస్తున్నారు. వేగంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై భ్రమలు తొలగుతున్నాయి. అందుచేత "భారత దేశంలో జాతీయ విముక్తి ఉద్యమం దాని యొక్క అభివృద్ధిక్రమంలో నూతన, ఉన్నత దశలోకి ప్రవేశించిందనీ మరియు అది మరింత వేగంగా పురోగమిస్తున్నదనీ భావించటానికి" (Balabushevich), విరుద్ధంగా (sic) భారత దేశంలోని అనేకప్రాంతాలలో ప్రజా విప్లవానికి ఇవి తగిన కారణాలు అని చెప్పటం సరియైనది అవుతుంది. కాంగ్రెస్ పట్ల భ్రమలు పూర్తిగా తొలగిపోయాయని చెప్పడం అసత్యం. (వక్కాణింపు నాది). గాంధేయ వాదాన్ని సోషలిష్టు పార్టీ నాయకత్వమొక్కటే వ్యాప్తి చేస్తున్నదని చెప్పడం అసత్యం. ఇదంతా అధిగమించవలసిన అడ్డంకులను చూడ నిరాకరించటం, అతితక్కువగాచేసి చూడటం అవుతుంది. ఇది పార్టీ యొక్క అతివాద సెక్టేరియనిజాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికీ, దుస్సాహస చర్యలకు పాల్పడటానికి దారితీస్తుంది. బలభూషేవిచ్ యొక్క ఈ దిగువ హెచ్చరిక పట్ల తీవ్రమైన శ్రద్ధ పెట్టాలి.

"ఏది ఏమైనా కొన్ని జిల్లాలలో రైతాంగ పోరాటం ఉన్నత స్థాయిని చేరుకున్నప్పటికీ, ఇది ఇప్పటికీ తీవ్ర అసమానతలతో ఉన్నదనీ, జాతీయలక్షణాన్ని సంతరించుకోలేదనీ గుర్తించాలి."

ఇదే విధంగా డైకోవ్ తన రచన "భారత దేశంలో బ్రిటిష్ పాలనలో సంక్షోభం మరియు దాని ప్రజాపోరటాలలో నూతన దశ" లో "ప్రస్తుత ఉద్యమం లోని ఐక్యత మరింత తక్కువ ప్రమాదాంతో గెలుపుకు తీసింది" అని ఎత్తి చూపాడు.

మరలా :

"కార్మికవర్గమూ, భారత కమ్యునిష్టు పార్టీ రైతాంగ పోరాటంలో తీవ్రమైన ఇబ్బందులను అధిగమించాలి. ప్రగతినిరోధక గాంధేయవాద భావజాల ప్రభావం రైతాంగంపై ఇంకా బలంగా ఉంది. జాతీయ కాంగ్రెస్ అగ్రనాయకత్వం మోసమూ, నమ్మకద్రోహమూ చేస్తున్నప్పటికీ, రైతాంగంపై తన గణనీయమైన ప్రభావాన్ని ఇప్పటికీ జాతీయ కాంగ్రెస్ కొనసాగించ గలుగుతోంది.(రంగా మరి ఇతరుల వంటి) పటేల్, నెహ్రూల ఆశ్రితుల నేతృత్వంలోని విచ్ఛిన్నకర అఖిలభారత కిసాన్ కాంగ్రెస్ కు రైతాంగం మధ్య తన నమ్మకద్రోహానికి స్థానం పోనాడ కలుగుతున్నదనే వాస్తవాన్ని జాతీయ కాంగ్రెస్ పట్ల ప్రజలకు ఇంకా తొలగిపోని భ్రమలవలననే అని మాత్రమే వివరించడం సాధ్యం.సోషలిష్టు నాయకులు కూడా రైతాంగం మధ్య తమ విచ్ఛిన్నకర కార్యకలాపాలను కొనసాగించే ప్రయత్నం చేస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న సమరశీల రైతాంగ పోరాటాలనూ, కమ్యునిష్టు పార్టీ ప్రభావం పెరుగుదలనూ అణగదొక్కడమే లక్ష్యంగా కొంతకాలం క్రితం వారు సమాంతర రైతు సంఘాన్ని స్థాపించారు. (Balabushevich: Colonial Peoples struggles for liberation. P.52)

"జాతీయ కాంగ్రెసుకు ప్రజలలో కొంత ప్రభావాన్ని కలిగి ఉన్నదనే వాస్తవాన్ని విస్మరించే అవకాశం ఉంది. దీర్ఘ కాలంగా భారత దేశంలో బ్రిటీష్ సామ్రాజ్యవాదుల విధానాలకు ప్రధాన ప్రతిపక్షంగా భావించబడుతున్న, కొనసాగుతున్న సాంప్రదాయం ద్వారా దీనిని కొంతవరకు వివరించవచ్చు. బ్రిటీష్ సామ్రాజ్యవాదులతో తాము రాజీ పడుతున్న విషయాన్ని కప్పిపుచ్చడానికి కాంగ్రెస్ వారు చేస్తున్న జాతీయవాద వాగాడంబర ప్రచారాన్ని కూడా కొంత కారణంగా వివరించవచ్చు. కానీ జాతీయ కాంగ్రెస్ యొక్క ప్రగతినిరోధక చర్యల పట్ల భారత కార్మికులలో పెద్ద ఎత్తున అసంతృప్తి , ఆగ్రహం పెరగడం ప్రారంభమయ్యింది. ప్రగతినిరోధక గాంధేయవాదం బట్టబయలైన కొద్దీ ప్రజలపై జాతీయ కాంగ్రెసు యొక్క ప్రభావం చాలా వేగంగా తొలగిపోజొచ్చింది." (ibid; p.59).

Edit with WPS Office

అందుచేత 1) బడాబూర్జువా వర్గం కాంగ్రెస్ నాయకత్వం ద్వారా, సోషలిష్టు నాయకత్వంతో కూడా కలిసి గాంధేయవాదాన్ని ప్రచారం చేసున్నది 2) రైతాంగ ఉద్యమంలో అసమాన పెరుగుదల ఉన్నది అనే ఈ రెండు కారణాలను మనం మనసులో ఉంచుకోకపోతే మనం మన కర్తవ్యాన్ని తీవ్రంగా కుదించుకొని దుస్సాహస చర్యలకు పాల్పడే అవకాశం ఉంది.

మొత్తం వాస్తవ స్థితిని చూడటానికి కేంద్ర కమిటీ నిరాకరించింది, కర్తవ్యాలను అర్ధంచేసుకోలేదు. అందుచేత, కొన్ని సంస్థాగత (క్రింది గీతలు నావి) కర్తవ్యాలను పూర్తిచెయ్యాలని, అతివాద ముఠాతత్వంతో (సెక్టేరియనిజం) ధ్వంసం చెయ్యబడిన పార్టీ యంత్రాంగాన్ని పునర్నిర్మించాలనీ, సాయుధ చర్యలను ప్రారంభించడానికి అనువుగా కామ్రేడ్స్ కు విద్యగరపాలని అది చెబుతున్నది.ట్రాట్స్కీవాదం పట్టిన తప్పుత్రోవలలో ఒక ముఖ్యమైనది మనం రైతాంగాన్ని విస్మరించామనే, రైతాంగాన్ని విభజించామనే, మిత్రులుగా చేసుకొని సమీకరించవలసిన వారిని శత్రువులుగా చేసుకున్నామనే, సంస్కరణవాద భావజాలం మాత్రమే కాదని గాంధేయవాదానికి వ్యతిరేకంగా క్రమబద్ధంగా పోరాడలేదనే; మనం కిసాన్ సభ, పార్టీ సంస్థలను రద్దు చేశామనే విషయాలను కేంద్ర కమిటీ మర్చిపోయింది. నిర్మాణ సమస్యలను మాత్రమే పట్టించుకోవడం, ఇతర తక్షణ కర్తవ్యాలనూ, ముఖ్యమైన కారణాలను విస్మరించడం మరొకమారు వైఫల్యానికి దారి తీస్తుంది. కేవలం ప్రచారం మాత్రమే ఈ కర్తవ్యాలను నెరవేరుస్తుందని దీనర్థం కాదు. ప్రచారం, విభిన్న రూపాలలో ప్రజాపోరాటాలూ, సాయుధ ప్రతిఘటన, పార్టీ, రైతు సంఘం వంటి ప్రజాసంఘాల నిర్మాణం, వీటన్నిటినీ కలిపి ఏకకాలంలో కొనసాగించాలి. ఏదో ఒక నిర్ణీత మూస పద్ధతి ఉండగూడదు. " పైన పేర్కొన్న కర్తవ్యాలను నిర్వర్తించలేదనే పేరున శత్రువు దాడి చేసినప్పుడు, లేదా ప్రజలు పోరాటాలకు సిద్ధంగా ఉన్నప్పుడు మనం నోరు మూసుకు కూర్చోలేము. అటువంటి సందర్భంలో ప్రజలకు నాయకత్వం వహిస్తూ, శత్రువు యొక్క ఫాసిష్టు దాడులను ప్రతిఘటిస్తూనే ఆ కర్తవ్యాలను పూర్తి చెయ్యాలి" అన్న కేంద్ర కమిటీ సూత్రీకరణ అర్థమేమిటో నేను అర్థంచేసుకోలేకపోతున్నాను. ప్రజలు పోరాటాలకు సంసిద్ధంగా ఉన్నప్పుడు మనం తప్పకుండా వారికి నాయకత్వం వహిస్తాం, కానీ సంఖ్యాపరంగానూ, ఆయుధ పరంగానూ బలమైన శత్రువు మనపై దాడిచేసిన ప్రతిసందర్భం లోనూ ముఖాముఖి ఎదుర్కోవాలని దానర్థమా? యుక్తి మార్గాన్నీ, వెనకడుగు (తిరోగమనాన్ని) మొదలైన వాటిని అది త్రోసిపుచ్చుతున్నదా? దానర్థమదని నేను ఖచ్చితంగా అనుకోవడం లేదు, కానీ ఆ సూత్రీకరణను తప్పుగా అర్ధంచేసుకొనే అవకాశం ఉంది.

ఈ విభాగంలో ముఖ్యాంశాల సమీక్ష. ఇంకెంతమాత్రమూ సుదూర స్వప్నం కాదనీ, అది ఇప్పటికే దేశంలోని కొన్ని ప్రాంతాలలో ప్రారంభమయ్యిందనీ, పార్టీ తన రాజకీయ,నిర్మాణ కర్తవ్యాలను నిర్వర్తిస్తే అది దేశమంతా అనతికాలంలోనే విస్తరిస్తుందనే భావనలో సాయుధపోరాటం మన ఎజండాలో ఉంది. ప్రజలు తమ అనుభవాలనుండి త్వరగా నేర్చుకొనడానికి అనువైన సానుకూల బాహ్య పరిస్థితులు ఉన్నాయి, ప్రజలు నేర్చుకుంటున్నారు కూడా. అయితే దేనిని మరీ సులభంగా తీసుకొని భారత దేశంలోనూ, పాకీస్తాన్ లోనూ అంతటా సాయుధ గొరిల్లా చర్యలకు సిద్ధంగా ఉన్నదనీ ఏవో కొన్ని నిర్మాణపరమైన కర్తవ్యాలను నిర్వహిస్తే సరిపోతుందనీ నొక్కి వక్కాణించడం వాస్తవాన్ని చూడలేని గుడ్డితనం, ప్రమాదకరమైన దుస్సాహసిక నిర్ణయాలకు దారితీస్తుంది. గెరిల్లా పోరాట రూపమే కాక యితర పోరాట రూపాలు కూడా ఉన్నాయనీ, వాటిని కూడా శత్రువుని నిలవరించడంలో, ప్రతిఘటించడంలో, ప్రజలను సంసిద్ధులను జేయడంలో ఉపయోగించుకోవాలనీ తప్పక గుర్తుంచుకోవాలి. పోరాట రూపాలు నిర్దిష్ట పరిస్థితులను అంచనా వేయడం పైనా, విశ్లేషించడం పైనా ఆధారపడి ఉంటాయి.

పట్టణాలలోనూ, పారిశ్రామిక ప్రాంతాలలోనూ మనం నిర్వర్తించవలసిన కర్తవ్యాలను గురించి

Edit with WPS Office

ఆచరణాత్మకమైనది ఏదీ ఆలేఖలో లేదు. కార్మికవర్గం లోని అనైక్యత గురించి , కార్మికవర్గం లోని ఒక విభాగంపై జాతీయ సంస్కరణవాద ప్రభావం గురించి, పొలిట్ బ్యూరో విధానాల వలన మన కార్మికసంఘాలన్నీ విచ్ఛిన్నమవడం గురించిన గుర్తింపే లేదు. కార్మికవర్గం లోని అత్యధికులపై భారత కమ్యూనిష్టు పార్టీ ప్రభావం లేదనే విషయం గుర్తించలేదు. కార్మికవర్గ ఆధిపత్యాన్ని సమర్ధవంతంగా నిర్మించడానికి అడ్డుగా ఉన్న వివిధ అడ్డంకులివీ. అందుచేత బలబుషేవిచ్ ఈ విధంగా హెచ్చరిస్తున్నాడు:

" భారత కార్మికవర్గమూ, దాని పార్టీ ప్రజలకోసం అది చేసే పోరాటాలలో తీవ్రమైన ఇబ్బందులను అధిగమించవలసి యుంటుంది, వీటన్నిటికీ తోడు తన శ్రేణులలోనే ఐక్యత సాధించడానికి అది పోరాడవలసి యుంది. భారత దేశంలో జాతీయకాంగ్రెస్, సోషలిష్టు పార్టీలలోని ప్రగతినిరోధక నాయకత్వం కార్మికోద్యమాన్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నది. దేశ విభజన సమయం నుండి కమ్యూనిష్టుల తో సహా ప్రగతిశీల నాయకుల నేతృత్వం లోని అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసే కాక మూడు కొత్త సమాంతర ట్రేడ్ యూనియన్ కేంద్రాలు పుట్టుకు వచ్చాయి. అవి జాతీయ కాంగ్రెస్ నాయకులు పటేల్, నెహ్రూలు (Sic) సృష్టించిన ప్రభుత్వ, పరిశ్రమల యజమానుల సంస్థయైన భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, సోషలిష్టు పార్టీ నాయకత్వ చొరవతో స్థాపించబడిన హింద్ మజ్దూర్ సభ, కలకత్తాలో ఏర్పడిన యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ లు. ఆ తరువాత వచ్చిన మూడు సంస్థలూ అఖిలభారత ట్రేడ్ యూనియన్ తో పోల్చినప్పుడు చాలా బలహీనంగా ఉన్నప్పటికీ, వాటి నాయకుల విచ్ఛిన్నకర, విభజించే విధానాలు కార్మికవర్గ పోరాటమార్గంలో అడ్డంకిగా ఉన్నాయి. ఉదాహరణకు 1949 మార్చిలో జరగనున్న, అన్ని ట్రేడ్ యూనియన్లకు చెందిన రైల్వే కార్మికులలో 95శాతం మంది సమ్మెకు అనుకూలంగా వోటు వేసిన ఎనిమిది లక్షలమంది రైల్వే కార్మికుల జనరల్ స్ట్రైక్ కు సోషలిష్టు నాయకుల విచ్ఛిన్నకర చర్యలు దీనికి ఉదాహరణ. పాకీస్తాన్ లోని ట్రేడ్ యూనియన్ ఉద్యమం కూడా చీలిపోయింది". (Balabushevich: p.45-46).

చైనా చరిత్రనుండి గుణపాఠాలు తీసుకోవాలి. 'వలస దేశాల ప్రజల జాతీయ విముక్తి పోరాటాలలో కార్మికవర్గం యొక్క ప్రముఖ/ నాయకత్వ పాత్ర' అనే వ్యాసంలో మాసలెన్నికోవ్ ఈ విధంగా వ్రాశాడు:

"చైనా కమ్యూనిష్టు పార్టీ తన కార్యకలాపాల ప్రారంభం నుండే శక్తివంతమైన కార్మిక సంస్థను సృష్టించి ఉండకపోతే, ఈ సంస్థలు (Sic) మరియూ వీటన్నిటికంటే (ట్రేడ్ యూనియన్లు) కార్మిక సంఘాలు కార్మికోద్యమానికి నాయకత్వం వహించి విప్లవపథం లో, సోషలిజంతో ఏకం చేసే మార్గంలో నడపడంలో విజయవంతమై యుండకపోతే చైనా విప్లవంలో కార్మికవర్గ ఆధిపత్యం సాధ్యమయ్యేది కాదు."

మనం అధిగమించవలసిన యితర అంశాలు కూడా తప్పిపోకూడదు. భారత దేశంలో లాగా కాకుండా చైనాలో బూర్జువా వర్గం బలహీనంగానూ, అనైక్యంగానూ ఉన్నారు, భారతదేశంలో లాగా జాతీయ సంస్కరణ వాదం ఇంత బలమైన ప్రభావాన్ని కలిగి లేదు.

కార్మికవర్గ రంగంలో అనుసరించవలసిన వ్యూహాలకు సంబంధించి పెకింగ్ ప్రణాలికను సరిగ్గానే ఉదహరించారు. రైతాంగం పైనా, జాతీయ విముక్తిపోరాటంలోనూ, ఆధిపత్యసాధనకు రాజకీయ సాధారణ సమ్మెలు (జనరల్ స్ట్రైక్) ప్రత్యేక పద్ధతులు కావు అనేది నిజం. కానీ, కార్మికరంగం లోని నిర్దిష్ట పరిస్థితులను పరిగణనలోకి తీసుకొనే లేదు. (Sic). కార్మికవర్గ ఐక్యతా సాధనకు, కార్మికవర్గ సంఘాల ఏర్పాటుకు, కార్మికవర్గం పైనా, దాని సంస్థల పైనా సైద్ధాంతిక, నిర్మాణపరమైన భారత కమ్యూనిష్టు పార్టీ యొక్క నాయకత్వానికి పిలుపు ఏది?

Edit with WPS Office

కార్మికవర్గీకరణ పేరున పెట్టీ బూర్జువా వర్గానికి వ్యతిరేకంగా శత్రువైఖరిని పాత పొలిట్ బ్యూరో పెంపొందించింది. అందుచేత పెట్టీ బూర్జువా వర్గ పాత్రను గురించి కేంద్ర కమిటీ లేఖలో ప్రస్తావనే లేకపోవడం ఆశ్చర్యకరం. లి – లి సాన్ పెకింగ్ సమావేశం ఈ క్రింది విధంగా చెప్పారు:

" రెండవ స్థానంలో, నగరాలలోని పెట్టీ బూర్జువాలతో, ప్రత్యేకించి సమరశీల మేధావి వర్గంతో ఐక్యమైంది. సామ్రాజ్యవాద, ఫ్యూడల్ అణచివేతకు గురౌతున్న, సాంస్కృతికంగా వెనుకబాటు తనంలో ఉన్న చైనా వంటి దేశాలలో మేధావి వర్గం తరచుగా ఒక ప్రత్యేకమైన ప్రముఖ పాత్రను నిర్వహిస్తుంది. వారు సామ్రాజ్యవాద వ్యతిరేక, ఫ్యూడల్ వ్యతిరేక సిద్ధాంత ప్రారంభకులూ, ప్రచారకులూ మాత్రమే కాదు, తరచుగా విప్లవోద్యమానికి అగ్రగామి కూడా. వారి వర్గస్వభావంలో అంతర్గతంగా ఉన్న తొందరపాటు, గాలిలో తేలిపోవడం, విపరీత మరియు సాహసకృత్యాలకు పాల్పడటం తదితర ధోరణులు మొత్తం విప్లవోద్యమం పైనే ప్రతికూల ప్రభావం చూపకుండా ఉండే విధంగా ప్రత్యేక దృష్టి సారిస్తూనే ఈ విప్లవశక్తులను ఏకం చెయ్యడానికి కార్మికవర్గం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి." (China Digest: Vol. VII. No.6:p.18.).

ఇదేవిధంగా పాత పొలిట్ బ్యూరో వామ పక్షాలన్నిటినీ శత్రువులుగా ప్రకటించి, ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా వారు మన సంస్థలను వీగిపోయేటట్లు చేసింది. ఈ నూతన లేఖలో కూడా అన్ని వామపక్షాల, సమూహాల నాయకత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలని పేర్కొనబడింది, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్న అన్ని పార్టీలనూ, సమూహాలనూ, వ్యక్తులనూ ఐక్యం చేయాలనే పిలుపు ఎక్కడా యివ్వలేదు. వామపక్ష ముఠాతత్వం (సెక్టేరియనిజం) తీవ్రంగా ఉన్నది.

మనం జనతా ప్రజాస్వామ్యం కొరకు పోరాడుతున్నామనీ, సోషలిష్టు విప్లవం కోసమో లేదా మార్క్సిష్టు విప్లవం కోసమో పోరాటం చేయటం లేదని స్పష్టంగా ప్రకటిస్తూ ఒక పేరా వ్రాసి ఉండాల్సిందని నేను భావిస్తున్నాను.

# నిర్మాణ సమస్యలు :

ట్రాట్స్కీ వాద రాజకీయాలూ, టిటో వాద పద్ధతులూ సృష్టించిన పీడకలలను, వాటి నుండి వచ్చిన దుష్పరిణామాలను పాత కేంద్ర కమిటీ గానీ లేదా నూతన కేంద్ర కమిటీ గానీ స్పష్టంగా అవగాహన చేసుకోలేదని తీసుకున్న సంస్థాగత చర్యలనుండి నేను అనుకుంటున్నాను. పాతనాయకులకు వ్యతిరేకంగా కొన్ని కఠినమైన పదాలను వాడినా, మొత్తం వ్యవహారాన్ని చాలా తేలికగా తీసుకోవడం జరిగింది.

రెండవ మహాసభ తరువాత టిటోవాదుల అంటే బి.టి.ఆర్., బాబీ / రోబీ, గౌర్,ల పద్ధతులు బెంగాలులో అమలుపెట్టడం ఇది రెండవ మారు. బెంగాలు PCMS సాధారణంగా యితర PCMS యొక్క ఆధిపత్యధోరణిని (high handedness)వ్యతిరేకిస్తున్నారు, అందుచేత దానిని పరిష్కరించవలసి యుంది. అనంత సింగ్ వ్యవహారంలో గౌర్ మరియూ రోబీలను కాపాడటానికి అర్ధసత్యాలు స్వేచ్ఛగా చెప్పారు. అతనిని గురించిన నివేదికలు గౌర్ మరియూ రోబీలకు తెలిసినప్పటికీ ఇతర PCMS నుండి దీర్ఘకాలంపాటు దాచారు. పొలిట్ బ్యూరో సభ్యులు నిరపాయకరంగా తప్పించుకోగా ఇతర PCMs ఆలస్యంగా చర్యలు తీసుకున్నందుకు మందలించబడ్డారు.S.K. ఆచార్య విషయంలో మొత్తంనిజం బయటపడలేదు. తక్కువ శిక్ష విధించాలని సిఫార్సు చేస్తూ PCMs వెల్లడించిన అభిప్రాయాన్ని నిర్లక్ష్యం చేసి పొలిట్ బ్యూరో అతనిని బహిష్కరించింది. అతని

Edit with WPS Office

సలహాదారుడైన రోబీ అతనిని బలిపశువును చేసి తాను గొప్పవానిగా (హీరోగా) చలామణి అయ్యాడు. మా అభ్యర్ధనలు ఉన్నప్పటికీ రాష్ట్ర కమిటీ సమావేశాలు పిలవరాదని ఉద్దేశపూర్వకంగా నిర్ణయించబడింది, రాష్ట్ర కమిటీని రద్దు చేయవలసిన అవసరాన్ని నిరూపిస్తూ రోబీ ఒక పత్రాన్ని వ్రాశాడు. ఆ విషయంపై చర్చించటానికి రాష్ట్ర కమిటీ సమావేశం పిలవాలనీ, మా అభిప్రాయాన్ని సభ్యులకు తెలియజేయాలనీ(సర్క్యులేట్) మాలో కొందరం డిమాండు చేశాము. అటువంటిదేదీ జరగలేదు కానీ ఎన్నికైన రాష్ట్ర కమిటీని నిరంకుశంగా రద్దుచేశారు. ఆ తరువాత పొలిట్ బ్యూరోచే ఎంపిక చేయబడి (నామినేట్) ప్రతిపాదించబడిన రాష్ట్ర కమిటీ, ఒక క్రమపద్ధతిలో బెంగాలులోని జిల్లా కమిటీలన్నిటినీ విచ్ఛిన్నం చేసి పునర్నిర్మించింది. మార్చి 9 తరువాత యితర రాష్ట్రాల (ప్రావిన్సుల) విషయంలో కూడా ఇలాగే వ్యవహరించారు. అబద్దాలూ, అసత్యాలూ, అపవాదులే కాకుండా కామ్రేడ్స్ ను మానసిక వేదనకు గురిచేసేందుకు, వారిని కొందరు భయభ్రాంతులు చేసేవారి ఆధీనంలోని డెన్లలో అనుమానితులుగా చుట్టుముట్టి ఉంచే ఒక వ్యవస్థ పొలిట్ బ్యూరోచే అభివృద్ధి చేయబడింది. వారు(కామ్రేడ్స్) తమ నైతికస్థైర్యాన్ని కోల్పోయిన తరువాత వారినుండి ఆత్మవిమర్శా పత్రాలను రాబట్టారు. పొలిట్ బ్యూరో అనుసరించిన యితర టిటోవాద పద్ధతులను లేఖలో ప్రస్తావించారు. ఇది తిరుగుబాటే. యింకా ఒక విధమైన ఒప్పుకోలులాగా లేఖలో ఈ విధంగా వ్రాసారు: " పొలిట్ బ్యూరో యొక్క టిటోవాద పద్ధతులు యుగోస్లావియా పార్టీలో లాగా యింకా తీవ్ర రూపం దాల్చలేదు." ఎంతటి ఓదార్పు: రాజ్యాధికారం లేకుండా పొలిట్ బ్యూరో ఇంతకన్నా యింకేమి చేయగలదు? నాకు ఆశ్చర్యం వేస్తున్నది. ఒకవైపున ఈ విధంగా జరుగుతూ వుంటే మరొకవైపున ఇంతకూ ముందు అలా చేసినందుకు రెండవ మహాసభలో మందలించచబడిన అధికారిక పత్రాలను అణచివేస్తున్నాడు(దాచివేస్తున్నాడు). కమ్యూనిష్టు సమాచార బ్యూరోనుండి బహిష్కరించబడిన తరువాత టిటోతో యిచ్చిన వివరణపత్రం పొలిట్ బ్యూరో సభ్యులకు పంచినట్లు కనుపిస్తున్నది, మన బొంబాయి ప్రధాన కార్యాలయాన్ని టిటో వాణిజ్య ప్రతినిధులు సందర్శించారు. సామ్రాజ్యవాదుల పత్రికల మార్గంలోనే మావోపై అపవాదులు ప్రచారం జరిగింది. రెండవ మహాసభలో జోషీ ఒక్కడినే బలిపశువును చేసిన విధంగా ,అంతిమంగా ఇప్పుడు BTR ఒక్కడినే అపరాధిని చేసే విధంగా ఈ లేఖ వ్రాయబడింది. ప్రధాన కార్యదర్శిగా జరిగినవాటికి అతను ప్రధాన బాధ్యత వహిస్తాడు కానీ అతనితో పాటే ఉన్న యితర పొలిట్ బ్యూరో సభ్యుల మాటేమిటి? అధికారి విషయం ఏమిటి? బెంగాలు రాష్ట్ర కమిటీకి అనుసంధానించబడిన పొలిట్ బ్యూరో సభ్యుడు గౌర్ మాటేమిటి? భీభత్సం మరియు ఇతర టిటోవాద పద్ధతులను అనుసరించిన బెంగాలు రాష్ట్ర కమిటీ నేరాలకు బెంగాలు రాష్ట్ర కమిటీతో పాటు అతనికి కూడా సమాన బాధ్యత ఉంది. విరక్తీ, ఉదాసీనత, ఊగిసలాటలే గౌరవపురస్కారాలైతే వాటికి గౌర్ అర్హుడు. అందుచేత తక్కువలో తక్కువగా చేయవలసింది BTR, రోబీ, గౌర్, అధికారీల పేర్లను పేరు పేరునా ప్రస్తావించి వారి తప్పులను ఎత్తి చూపి ఉండవలసింది. కానీ గౌర్ ను కేంద్ర కమిటీలోకి తీసుకున్నారు, రోబీ పేరును ప్రస్తావించనే లేదు.

వారి విమర్శకూ, అప్రమత్తతకూ పార్టీ శ్రేణులను రెండవ మహాసభలో చేసిన విధంగానే లేఖలో పొగిడారు. కానీ, తదుపరి చర్చలూ, ఆచరణాత్మక పనుల ఆధారంగా ఖాళీగా ఉన్న రెండు స్థానాలను ఇతరులతో పాటు పాత కేంద్రకమిటీ సభ్యులతో నింపవచ్చునని ప్రకటించారు. అదేవిధంగా సూత్రాలలోని 4 (పాయింటు) అంశంలో పొలిట్ బ్యూరో, కేంద్ర కమిటీలలోని పాత సభ్యులను ప్రత్యేకంగా ప్రస్తావించి వారు అర్హతపొందినప్పుడు వారిని పొలిట్ బ్యూరో, కేంద్ర కమిటీలలోనికి తీసుకుంటామని హామీ యిచ్చారు. కేంద్ర కమిటీలలోని పాత సభ్యులను ప్రత్యేకంగా ఎందుకు ప్రస్తావిస్తున్నారు? కేంద్ర కమిటీలోకి పార్టీ శ్రేణులు ఎవరినైనా ఎన్నుకోవచ్చు. వీరికే ఎందుకీ ప్రత్యేకత ? విషయమేమిటంటే వారూ చేసిన నేరాలను తీవ్రమైనవిగా చూడలేదు, అలాంటి సభ్యులు తమను తాము సులభంగా సరిదిద్దుకుంటారని భావించారు. దిద్దుబాటు సూత్రం సరియైనదే, పాత పొలిట్ బ్యూరోలోని సభ్యులను శిక్షించకూడదు, కానీ దిద్దుబాటు జరిగేది కేంద్రకమిటీ, పై కమిటీలలోనేనా?

Edit with WPS Office

శ్రేణులనుండి వచ్చిన విమర్శలు, పొలిట్ బ్యూరో తన నిరంకుశ పద్ధతులనుండి బయటకు రావడానికి తోడ్పడ్డాయనీ మరియూ దానిని స్పృహలోకి తీసుకువచ్చాయనీ, కేంద్ర కమిటీ మలుపు పూర్తిగా తిరగడానికి సహాయపడ్డాయనీ మూడవ పాయింటులో చెప్పబడింది. ఇది మన పార్టీ యొక్క గొప్ప భవిష్యత్తుకు ఆశాజనక సంకేతమని చెప్పడం జరిగింది. అటువంటి ఆత్మ సంతృప్తి, తేలికగా తీసుకొనే, సాధారణ వ్యాఖ్యలు రానున్న పెను ప్రమాదానికి సూచనలని నేను అనుకుంటున్నాను. ట్రాట్స్కీ వాదాన్నీ, టిటో వాదాన్నీ ఇంత తేలికగా చూడగూడదు. వీటిని దీర్ఘకాలం ఆచరించిన కామ్రేడ్స్ ను తీవ్రంగా, సునిశితంగా పరిశీలించాలి, వీరిలో ఆరోగ్యకర మార్పు రావడానికి చాలా కాలం పడుతుంది.

కొత్త కేంద్ర కమిటీకి సభ్యులను ఎంపిక చేసుకోవడానికి నాలుగు సూత్రాలను పాత కేంద్ర కమిటీ నిర్దేశించింది. యింతటి ఉన్నత విలువలను ఎందుకు నిర్దేశించింది ..... కొంతమేరకు ఇద్దరు లేదా ముగ్గురు పాత కేంద్రకమిటీ సభ్యులు మాత్రమే ఈ అర్హతలు కలిగి ఉన్నారనేది స్పష్టంగా ఉన్నప్పుడు మరింత నిరాడంబరమైన విలువలు నిర్దేశించి వుంటే బాగుండేది. ఈ మోతలు ఖంగుమంటున్నప్పటికీ చాలా బోలుగా ఉన్నాయి. మొదటి మూడు సూత్రాలకూ, ఆంధ్రా కామ్రేడ్స్ ముగ్గురు మాత్రమే అర్హులని, సుందరయ్య, (కేరళకు చెందినా)నంబూద్రిపాద్ లు అర్హులు కారని నా అభిప్రాయం. పాత లేదా కొత్త కేంద్ర కమిటీ సభ్యులెవ్వరికీ అవి సరిపోవు. BTR, గౌర్, జతిన్ రఘు లకు నాల్గవ సూత్రం సరిపోతుందని నాకు తెలుసు.

ఏమైనప్పటికీ మాధవ్, పరులేకర్, సుందరయ్యలను గురించి తీవ్రమైన సమస్యలున్నాయి, వారి ఆత్మవిమర్శ అత్యవసరంగా అవసరం. హాజోంగ్ పోరాటంలో అతని నాయకత్వ పాత్ర కారణంగా కేంద్రకమిటీలో సభ్యత్వానికి బెంగాలు నుండి ఆజాద్ ఒక్కడే తగినవాడు.

ప్రాధమికంగా పార్టీ మహాసభ జరపరాదనే నిర్ణయం తప్పు, దానిని మార్చాలి. ట్రాట్స్కీ విధానాలను, టిటో పద్ధతులను అమలుజరిపే పద్ధతులను తీవ్రమైనవిగా పరిగణించలేదనేది మరొకమారు స్పష్టమే. పార్టీ ఏ విధమైన స్థితికి తీసుకురాబడిందంటే రాష్ట్ర మహాసభలలోనూ, కేంద్ర స్థాయిలో అఖిలభారత మహాసభలోనూ పూర్తిస్థాయిలో ప్రజాస్వామ్యాన్ని అమలు జరిపి చర్చలు జరిగినప్పుడు మాత్రమే రాజకీయంగా, నిర్మాణ పరంగా పార్టీ ఐక్యత సాధ్యం కాదు. ఇవేవీ లేకుండా పరిమిత స్థాయిలో కూడా ఉక్కు క్రమశిక్షణ, కఠినమైన కేంద్రీకరణలకు అర్థం లేదు, సభలూ, మహాసభలూ తప్పక జరపాలి. ఇది ఇప్పటి రాజకీయ అవసరం. సరైన విధానం అమలుజరపబడుతుందనే దానికి ప్రాధమిక హామీలలో ఇది ఒకటి. విధానపరమైన మార్పు ఉన్నప్పుడు, మహాసభ జరగకుండా కేంద్ర కమిటీ తనకు తానుగా పునర్నిర్మాణం చేసుకోగలదా అనేది నా అనుమానం. పార్టీ అంతరంగిక పరిస్థితిని చూసిన తరువాత పార్టీ మహాసభ జరపడం అవసరమనే నిర్ణయానికి నేను వచ్చాను.

ఇది, పాత కేంద్రకమిటీ తన నేరస్త నిష్క్రియాపరత్వానికీ, రెండవ మహాసభ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేసినందుకు తనను తాను ఖండిస్తూ తీర్మానాన్ని ఎందుకు ఆమోదించచదనేది నా ఊహను దాటిపోయింది. చాలామంది కేంద్రకమిటీ సభ్యులు జోషి (నాయకత్వాన్ని అనుసరించి) చెప్పుచేతల్లో ఇరుక్కొనిఅతనిని వదిలించుకున్న తరువాత BTR తదితరుల చెప్పుచేతల్లో ఇరుక్కున్నవారే. వారు దురదృష్టవంతులుగా కనపడుతున్నారు. వారిని కేంద్రకమిటీలోకి తీసుకోవాలని నేను అనుకోవడం లేదు.

వ్యక్తులపైనా, రాష్ట్ర కమిటీల పైనా పొలిట్ బ్యూరో (క్రమశిక్షణ) చర్యలు తీసుకున్నప్పుడు వాటిని పరిష్కరించవలసిన నియంత్రణ (కంట్రోలు) కమీషన్ ను ఎన్నుకుంటామన్న ప్రతిజ్ఞ ఏదీ ఈ లేఖలో లేదు.

Edit with WPS Office

# నూతన కేంద్ర కమిటీ నిర్ణయాలు

పొలిట్ బ్యూరో సభ్యుల ఆత్మవిమర్శ లనూ, పాత కేంద్ర కమిటీ సమావేశాల వివరాలను (మినిట్స్) రాష్ట్ర కమిటీలకే కాక పార్టీ సభ్యులందరికీ అందించాలి. ఇది మాత్రమే రాజకీయ-నిర్మాణ ఐక్యతకు సహాయపడుతుంది.

పాత పొలిట్ బ్యూరో అనుసరించిన పద్ధతులు విచ్ఛిన్న కారుల, పదవీ వ్యామోహపరుల, గూఢచారుల పెరుగుదలకు అనువైన సారవంతమైన భూమికను ఏర్పరచాయని కేంద్ర కమిటీ భావిస్తున్నది. కానీ ఈ విషయంపై కొందరు పొలిట్ బ్యూరో సభ్యులతో ప్రారంభించి ప్రత్యేకించి పైనుండి విచారణ జరపటానికి ఎటువంటి విచారణా కమీషన్ వేయలేదు. టిటోవాద గూఢచారుల పట్ల తగినంత అప్రమత్తత లేకపోవడంపై అస్పష్టమైన సూచనలతో ఒక కమీషన్ ను నియమించారు. దీనర్థమేమిటో నేను అర్థం చేసుకోలేకపోతున్నాను.

1) కేంద్ర కమిటీ సమావేశాలను పిలవకుండా, కేంద్రకమిటీ అధికారాలన్నిటినీ ఆహంకారపూరితంగా(Sic) తమ గుప్పిటలో ఉంచుకోవడం 2) అసాధారణ పరిస్థితులున్నాయనే (వాస్తవానికి అటువంటి పరిస్థితులు ఏవీ లేకపోయినా, ఆ చర్యలకు కేంద్రకమిటీ లేదా పార్టీ మహాసభ లేదా సదస్సులో ఆమోదం పొందకుండా) అభ్యర్థనతో అన్ని రాష్ట్రకమిటీలనూ పునర్నిర్మించడం 3) తూర్పు, పశ్చిమ బెంగాల్ ల రెండింటికీ ఒకే రాష్ట్రకమిటీ ఏర్పాటు చేయడం. పార్టీ రెండవ మహాసభ తీర్మానం దీనిని అనుమతించలేదు. ఉద్యమ ఐక్యత కోసం ఒక సమన్వయ కమిటీని ఎన్నుకొని ఉండవలసింది.ఈ విధంగా ద్వారా పొలిట్ బ్యూరోలో ఒక భాగం పార్టీ కార్యక్రమాన్ని, నిబంధనలను ఉల్లంఘించిందని ఈ లేఖలో ఎక్కడా పేర్కొనలేదు.

ఉండడానికి (షాక్ ట్రూపర్ ని) భయబ్రాంతులకు గురి చేసేవారిని బీహార్ లో రాష్ట్ర కార్యదర్శిగా నూతన కేంద్ర కమిటీ అనుమతించినట్లు సమాచారం. ఈ అనైతిక నిర్ణయంపై వ్యాఖ్య చెయ్యడానికి ఏమీలేదు.

ట్రాట్స్కీవాదానికీ – టిటో వాదానికీ వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరాన్నీ, ఆవశ్యకతనూ నూతన కేంద్ర కమిటీ అర్థం చేసుకోలేదని నేననుకుంటున్నాను. అందుచేత పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యానికి హామీ అనేది అవాస్తవం మరియూ ప్రస్తుత కేంద్రకమిటీ మొత్తంగా పార్టీ శ్రేణుల విశ్వాసాన్ని పొందలేదు.

తెలంగాణా (సాయుధ పోరాటాన్ని) నిర్మించినందుకు, పొలిట్ బ్యూరో అనుసరించిన తప్పుడుపద్ధతులనుండి ఆంధ్రాను రక్షించినందుకు ఆంధ్రా కామ్రేడ్స్ మన గౌరవాభినందనలను పొందినప్పటికీ, వారు పొలిట్ బ్యూరో లేదా కేంద్రకమిటీ సభ్యులుగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించలేదని, సమాచార బ్యూరో సంపాదకీయం వెలువడే వరకు మన పార్టీ మొత్తాన్ని సరైన పంథాలో పెట్టడానికి ధైర్యం చెయ్యలేదని తుదిపలుకులలో నేను చెప్పక తప్పదు. యిప్పుడుకూడా సంస్థాగత మరియు రాజకీయ అంశాల విషయంలో వారి ప్రయత్నమంతా సయోధ్య మరియూ ఉదారావాదానికి సంకేతపదంగా ఉంది. ఇది మనపార్టీకి చెడు చేస్తుందనే దాన్ని సూచిస్తుంది.

23 – 07 – 1950 బకుల్

********

Edit with WPS Office

Typed Copy

RGASPI. F. 17.Op.137.D.437.LL.216-223

Edit with WPS Office

# THE LETTER OF NEW CENTRAL COMMITTEE – A REVIEW

# (23rd July 1950)

**Jyoti Basu** (P.Name Bakul)

